REGD. NO. A. 40 — విడి ప్రతి 0-3-0 — శుక్రవారం 30-1-59

# జమీన్ రైతు

సంపుటి 31 ⁑ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 5



## బాపూజీకి భక్త్యంజలి!

బాపూజీ దివికేగిన విషాదదినం జనవరి 30. గాంధీజీ మనలను వీడి అప్పుడె పదకొండేళ్లు నిండినవి. నేడు భారత ప్రజలు విషణ్ణ హృదయాలతో జాతిపితను సంస్మరిస్తారు. ఢిల్లీ రాజఘాట్‌లోని బాపూసమాధి నేడు అందరిదృష్టిని ఆకర్షిస్తుంది. ఢిల్లీలోని ప్రభుత్వాధినేతలు, నాయకులు, ప్రజలు స్వయంగా రాజఘాటుకు వెళ్ళి సమాధిపై పుష్పగుచ్ఛాలుంచి, భక్త్యంజలి ఘటిస్తారు. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ దంపతులు, డాక్టరు రాధాకృష్ణన్ ప్రభృతులు మహాత్ముని సమాధివద్ద ప్రార్థనలు జరపడం చిత్రంలో చూడవచ్చు.

# క్రొత్తపార్టీలో సోషలిస్టులు స్వతంత్రుల చేరిక?

## చెన్నారెడ్డివర్గం నిష్క్రమణపై అధికారవర్గాలలో ఆందోళన!

### 'హై' లేదు– 'కమాండూ' లేదు!!

కాంగ్రెస్ హైకమాండు పటుత్వం దినదినానికి నీరసిస్తూ, ఢేబర్ హయాంలో పూర్తిగా దిగజారిపోయినది. సర్దారు పటేలు కాలంలో హైకమాండు అంటే హడలుగా వుండేది. అగ్రనాయకుల దృష్టి నిష్పాక్షికంగా వుండడమే దానికి కారణం. కాంగ్రెస్ ఆదేశాన్ని ధిక్కరించేవాడు ఆరోజుల్లో ఆయుదు ఎవరు తప్పుచేసినా– నిర్దాక్షిణ్యంగా చర్యతీసుకొనబడేది. ఇప్పుడో అగ్రనాయకులే వర్గాలకు ఆత్తుఖ కాళ్ళేకున్నారు. అందువల్లనే వారి మాటకుగాని, వారి ఆజ్ఞకుగాని విలువలేకుండాపోయినది. కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో 'హై' (అధిక్యత) లేదు. 'కమాండు'(ఆజ్ఞాపాలన)గాని లేదు; హైకమాండు అనే మాటకు కాలదోషంపట్టిందేమో!

"కేవలం నాపై వ్యక్తిగతంగాకల ద్వేషం కారణంగా వారిలా అవలంబించారు" అని ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు విజయవాడలో డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు కాంగ్రెసునుంచి వైదొలగి వేరే రాజకీయ పార్టీ నిర్మించాలని చేసిన నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ, విలేకరులతో అన్నారు. అవతలివారిని అపహాస్యం చేస్తున్న ధోరణి ఈ వ్యాఖ్యలో కనపడుతున్నప్పటికీ ఇందులో నిజంకూడా అంతో లేదేమో. ఏ సంస్థలోనైనా ఆశయాలకూ ఆదర్శాలకూ ప్రాముఖ్యత సన్నగిల్లి, ఒక వ్యక్తి గాని కొద్ది వ్యక్తుల మూఠాచేతుల్లో అధికారమంతా కేంద్రీకృతమై, అధికారవాంఛ మితిమీరటంగాని వ్యక్తులు మరికొందరిని ఆ సంస్థలో తొక్కిపెట్టినప్పుడు, "వ్యక్తిగత" కారణాలపై అయినప్పటికీ, ఏనాటికైనా విడిపోక తప్పదేమో! ఈ విజయవాడ నిర్ణయంవల్ల ఆంధ్రరాజకీయాలు కొంత విస్పష్టరూపం దాల్చుతాయని భావించవచ్చు.

గత రెండు సంవత్సరాలనుంచి ఆంధ్ర కాంగ్రెసులో జరుగుతున్న తగాదాలు, వ్యక్తిద్వేషాలు పతాకస్థాయిలో ప్రజాస్వామ్యవాదులు, విజయవాడ నిర్ణయంవల్ల ఒకరకంగా తృప్తిచెందుతున్నారు. ఈ ముఠాల గ్రుద్దులాట ఇంతటితో సమాప్తమవుతున్నప్పటికీ ఇంతకంటె ముఖ్యమైన అంశమేమిటంటే,

### హైదరాబాదు లేఖ

★★★ మా విలేకరి ★★★

రాష్ట్రంలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయమైనపార్టీ మరొక ప్రజాస్వామ్యంపై విశ్వాసంకల ప్రతిపక్షంలేని లోటు ఇక తీరవచ్చును. అయితే ఇటు వీరు, కాంగ్రెసువాదులు కలహించుకుంటున్న కారణంగా కమ్యూనిస్టులు రాజకీయంగా బలపడకుండా చూడవలసిన అవసరంకూడా చెన్నారెడ్డి ప్రభృతులపైనే ఉంది.

—తరువాత 6-వ పేజీలో

నిర్మల స్పెషల్ * * *

కాఫీ పొడి - వక్క పొడి

❖ కాఫీ గింజలు వేయించినవి

పచ్చివి అమ్మబడును

నిర్మల కాఫీవర్క్స్

ట్రంకురోడ్డు — నెల్లూరు



# సోషలిజం వేలంవెర్రి!

## ● మికోయన్ మంత్రమహిమ-ప్రభుత్వంలోవచ్చిన సౌమ్యభావం అమెరికన్లలో యింకారాలేదు

## ● 62లో మికోయన్ రష్యాభాగ్యవిధాతకాగలడా?

జగన్నాథ రథం కదిలింది. భవిష్యద్దర్శనంలో కవికోకిల వీక్షించిన స్యందనం ఇదేనా? ఇదేనని మన ప్రధాని విశ్వాసం.

ఐతే ఈరథం పాటుపడుతుంటే ఆనందించే దెవరు, దానిక్రింద నలిగిపోయేదెవరు? ఏమో, ఎవరికీ తెలియదు. ఈ అగమ్యగోచరావస్థలో ఇదంతా దేశానికి హానికరమని కొందరు, హితకరమని కొందరు, ఇది గడ్డుకట్టదని కొందరు, ఇంతకంటె గత్యంతరం లేదని కొందరు వ్యాఖ్యానించు కుంటున్నారు.

ఈ స్థితిలో తన సంస్థకు చెందినవారికీ, ఇతరసంస్థలవారికీ తన పార్టీ చేత తాను మెప్పించిన కార్యక్రమాన్ని విపులీకరించి, మన ప్రధాని అందరికీ ప్రబోధిస్తున్నాడు.

ఇంత స్పష్టంగా ఈయన తన అభిప్రాయాలను వెల్లడించివుంటే, దాని పరిణామ మెట్లుండెడిదో?

కాలక్రమంగా, కాంగ్రెస్ పార్టీ నీతి రామాయణ స్వస్తి, రావణాయస్వస్తి అనే విధంగా నడిచింది. రామాయస్వస్తి అని మాత్రమే అనవలెనన్నవారు కాంగ్రెస్ సంస్థ నుంచి వైదొలగినారు. వారు వైదొలగి ఒక దశాబ్దమైనది. ఈ లోగా, ఆనేక సోపానము లెక్కి, మాతృసంస్థనైతం రామాయ స్వస్తి అన్నది. అనగానే ఏమాయె, రావణాయ శాఖకు జనం ఆ సంస్థలో పలుకుబడిగలవారై వున్నారుగదా అని విమర్శకులన్నారు. అంతట రావణాయకు క్విట్‌నోటీస్ జారీ అయినది. కాని, సమ్మన్ స్వీకరించక టలాయిస్తే ఏంచేస్తారు? ఇందులోనేవుండి, దీని కార్యక్రమాన్ని అమలులో భంగం చేస్తే ఏమవుతుంది? ఇట్టి వివిధ ప్రశ్నలకన్నింటికీ ఈ రచయితకు తోచిన సమాధానం ఒకటే.

ఎవరెవరెటువంటివారనే పరిశీలన సూక్ష్మంగా జరిగింది. దొంగలెవరో, దొరలెవరో తెలియక కాంగ్రెస్ నాయకులు ఉపేక్షించలేదు. కొంతకాలంవరకు అందర్నీ కూడగట్టుకు పోదామనే ఉద్దేశ్యంతో, ఇంతవరకు కథ నడచింది. ఇకమీద, యిందులో కొందరు వైదొలగినా సంస్థకు మంచిదే. కాని వారి స్థానాన్ని ఆక్రమించేదెవరు? స్వాతంత్ర్యానంతరం అభిప్రాయాలను పరిగ్రహించేయించే నాయకులను, ఉపనాయకులను, సహాయకులను సిద్ధంచేసేదెవరు?

ఇందిరాగాంధీ 'సోషలిస్టు ఫోరం' పేరిట ప్రోత్సహించిన పనియే చేసినా? ఇక కాంగ్రెస్ సంస్థకే నేతృత్వంవహించి, అదేపని కొనసాగించుచేసినా? గేబర్ మండలకమిటీలను పనిలో దింపుతే ఇంతవరకు మొత్తం సంస్థను పూర్తిమైన సోషలిస్టురూపాన్ని ఇవ్వదలంచినదేమో?

◆ ◆ ◆

ఇక, యిప్పుడు, దశాబ్దానికి పూర్వం వైదొలగిన మహాత్ము లేమంటారు? కాంగ్రెస్ సంస్థకు తెలుపలతీవుండి, కాంగ్రెస్‌తో కలుస్తూ-విడిపిస్తూ, సమయానుకూల వ్యక్తులై వుంటూరా లేక కాంగ్రెస్‌నుంచి గిట్టనివారు వైదొలగుతూవుంటే, వీరు లోకసభ ప్రవేశిస్తూ వుంటూరా?

రెండవసమస్య. కాంగ్రెస్ పేరిట ప్రతిష్ఠ, పలుకుబడి సంపాదించిన వారిలో యిప్పటి కాంగ్రెస్ కార్యక్రమం గిట్టనివారు కేవలం ఉన్నారుగదా, వీరంతా ఏమవుతారు? వైదొలగి రాజాజీ సూచించిన బుద్ధిమంతులైన మితవాదుల (good conservatives) కక్షను వీరు స్థాపించెదరా?

◆ ◆ ◆

అసలింతకూ దేశానికెందుకొచ్చి పడినది? సోషలిజం, కమ్యూనిజం మహోత్మ్యం.

పూర్వం, పరాయివారొచ్చి మనమీద పెత్తనంచేసిన రోజుల్లో, తిరుగుబాట్లు చేసేవారు చేస్తున్నా, మిగిలినవారిలో పెద్దలు, పిన్నలు ఆంగ్లమానవపు గులాములై వర్ధిల్లలేదా? 'ఆంగ్లమానవం' ఒక ఫాషన్ కాలేదా? అట్లే, మరికొంతకాలానికి పరాయి ప్రభుత్వాన్ని ఎదిరించడం ఫాషన్ ఐపోయింది. ఇందువల్లనేగదా, చిట్టచివర రోజులలో మన స్వరాజ్యోద్యమంలోకి అంతా రాగలిగారు. ఆ బలమే కడకు బలహీన కారణమైనది.

ఆ దెబ్బ దెబ్బ యిప్పటిదాకా మనం దాని తాకిడికి కోలుకోలేక పోయినాము.

> ## అజ్ఞాత దాతలు!
>
> —0—
>
> ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సహాయార్థం, పూరు పేరు లేకుండా ప్లానింగు కమిషనుకు 1958 మార్చి 1 తేది నుండి డిసెంబరు ఆఖరు వరకు 2265 రూపాయాల 87 నయా పైసలు చేరినవట. ఆదర్శవంతమైన దాతలంటె వీరుగదా! ప్రణాళిక సామాన్య ప్రజలలో కల్గిస్తున్న వుత్సాహానికి యిది ఒక చిన్న నిదర్శనం.

స్వరాజ్యం రాగానే పార్లమెంటరీ విధానం ఫాషన్ ఐపోయింది. ఆ ముచ్చటం తీరింది. అంతట ప్లానింగ్ అన్నారు. అదీ వచ్చింది. అందులోకి సోషలిజం కొత్త కలియవలెనన్నారు. దానిని కల్పినారు. ఇంతటితో ఆయిందా?

కమ్యూనిజంవల్ల ఒక అపాయమున్నపుడు దానికి విరుగుడుగా ఏమైనా మనం చేయవద్దా? వద్దా, మరి? కక్షకు చేయవలెను. కల్లలలో కొరకే ఆదవపు భూమిని భూమిలేని

—తరువ 10 వ పేజీలో



## సాంస్కృతిక విద్యారంగాలలో జరిగిన కృషి

స్వాతంత్ర్యప్రాప్తి అనంతరం భారతదేశపు సాంస్కృతిక జీవితానికి ఒక క్రొత్త ఉద్దీపనం కల్గింది. అంతకుపూర్వం సంవత్సరాలలో వలెనే 1958-లో కూడా సుసంపన్నమైన మన సాంస్కృతిక జీవనం కొత్తవన్నెలు పూని కాయలు కాసింది. గత సంవత్సరములో దేశంలో సాంస్కృతిక విద్యారంగాలలో సంభవించిన కొన్ని ముఖ్య సంఘటనలను యీ దిగువ చిత్రాలు వివరిస్తాయి.

❶ కాళిదాస జయంత్యుత్సవాల సందర్భంలో చరిత్రాత్మకమైన ఉజ్జయినీనగరంలో మేఘదూత ఇతివృత్తంగా రచించిన కొన్ని చిత్రాల ప్రదర్శనం ఏర్పాటుచేశారు. రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆ ప్రదర్శనాన్ని తిలకిస్తున్నారు.

❷ "భారతజాతీయ గ్రంథవివరణపట్టిక" తొలిసంచిక ప్రతిని సెప్టెంబరులో ప్రధాన మంత్రికి బహూకరించారు. దేశంలో వాఙ్మయ పరిశోధనను ప్రోత్సహించే నిమిత్తం వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ బృహత్తరమైన యీ ప్రచురణ కార్యక్రమాన్ని అమలుజరుపుతోంది. వైజ్ఞానిక పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రినుండి శ్రీ నెహ్రూ బహుమతిని అందుకోవడం చిత్రములో చూడవచ్చును.

❸ న్యూఢిల్లీలో అమీర్ ఖుస్రో సమాధివద్ద భక్తులు ప్రార్థనలు చేస్తున్న దృశ్యం. మేలో యిక్కడ నిష్ఠాపైన యీ ముస్లిం మహాత్మ్యదీయుని ఉర్సు వార్షికోత్సవాలు జరిగాయి.

❹ న్యూఢిల్లీలో ఇటీవల మొదటి విదేశ విద్యార్థుల ఆమవత్ని ప్రారంభించుబడెను. వైజ్ఞానిక, పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ వివిధ భారతీయ విశ్వవిద్యాలయాలలో చదువుతున్న కొందరు ఆసియా - ఆఫ్రికా యువతీయువకులతో ముచ్చటిస్తున్న దృశ్యం.

❺ న్యూఢిల్లీలో నవంబరులో జరిగిన అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవం సందర్భంలో బొంబాయి విశ్వవిద్యాలయ విద్యార్థినీ కొందరు బృంద నృత్యం చేస్తున్న దృశ్యం.

# వార్తలు-వ్యాఖ్యలు

## బాగ్దాద్ కూటమి

"కమ్యూనిజంనుంచి రక్షణ" అనే సాకుతో బాగ్దాద్ రాజ్యాలకూటమి ఏర్పడింది. ఆసియారాజ్యాలైన పాకిస్తాన్, ఇరాక్, ఇరాన్, టర్కీలతోను పశ్చిమరాజ్యాలైన బ్రిటన్ ప్రాముఖ్యంగా ఇందులో చేరినవి. పశ్చిమాసియాలో పశ్చిమ రాజ్యాల ప్రాబల్యాన్ని నిలబెట్టుకోవడానికి యీ కూటమిలో చేరిన ఆసియారాజ్యాలను తమ స్వప్రయోజనాలకు వినియోగించుకో ప్రయత్నించడం పశ్చిమ రాజ్యాల సంకల్పమైతే, బ్రిటన్ అమెరికాల నుండి ఆయుధాలను, ఆర్థిక సహాయాన్ని పొంది, యిరుగుపొరుగు దేశాలపై విరుచుకుపడి, తమ సరిహద్దులను విస్తరింపజేసుకో ప్రయత్నించడం పాకిస్తాన్, టర్కీ, ఇరాక్, ఇరాన్ రాజ్యాల ఆశయం. కాబట్టే ఇరాన్ పాకిస్తానులతో అమెరికా సైనికసంధి విషయంలో పేచీలువచ్చాయి. పరస్పర వైరుధ్యంగల ఆశయాలతో కూడిన కూటమి అయినందువల్లనే యీ కూటమి ఆశయం నెరవేరలేదు. క్రిందటి సంవత్సరం ఇరాక్ ఈ కూటమినుండి వైదొలగడంతో బాగ్దాద్ సంధి కొంతవరకు బలహీనమైనది. ఈ వారం కరాచీలో జరిగిన బాగ్దాద్ సంధి రాజ్యాల సమావేశంలో బాగ్దాద్ సంధి నిష్ఫలమైనదనీ, నిరుపయోగమైనదని ఇరాన్ ప్రధానమంత్రి చేసిన విమర్శ ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. కమ్యూనిజంనుంచి ప్రజాస్వామ్యాన్ని రక్షించడం బాగ్దాద్ సంధి లక్ష్యమైతే, యీ కూటమికి చెందిన రెండు రాజ్యాల్లో ప్రజాస్వామ్యం అంతరించి సైనికపాలన నెలకొనడంతోనే, యీ సైనిక కూటమిపస తేలిపోయింది. ఈ రక్షణసంస్థలు ప్రపంచశాంతిని కాపాడలేవని యికనైనా అగ్ర రాజ్యాలు గుర్తించడం అవసరం.

## పాకిస్తాన్ భూసంస్కరణలు

ఎట్టకేలకు ప్రజల అసంతృప్తినుండి బయటపడడానికి పాకిస్తాన్ ప్రభుత్వంకూడ భూసంస్కరణలు అమలుచేయబోతున్నది. ఈ సంస్కరణలు ప్రస్తుతం పశ్చిమ పాకిస్తానుకే పరిమితం కాగలవు. 500 ఎకరాలకు మించిన భూవసతి కలిగివుండరాదనేది పాక్ భూసంస్కరణల ఉద్దేశ్యం. మిగులు భూమిని కౌలుదార్లకుగాని తిరిగి రైతులకుగాని విక్రయిస్తారట. 500 ఎకరాల భూపరిమితి చాలమందికి హాస్యాస్పదంగా కనిపించవచ్చుగాని, పశ్చిమ పాకిస్తానులోని భూస్వామ్యవిధానం పరికించినప్పుడు అదే విప్లవకరంగా తోచకతప్పదు. ఇండియాలో జరిగినట్లుగా, సంస్థానాధీశుల, జమీందారీ జాగీర్దారీలరద్దు, పాకిస్తానులో యింతవరకు జరగలేదు. స్వాతంత్ర్యం [illegible] భూస్వాములు అక్కడ [illegible] మాత్రమే. అక్కడ రైతాంగం ఎక్కువభాగం కౌలుదార్లుగావుండి, పంటలో సామాన్యపద్ధతి అమలు జరుగుతున్నది. పంజాబులో నూటికి 50 మంది రైతులకు, మొత్తం భూముల్లో నూటికి ఒక వంతుకూడా లేదు; నూటికి 95 పాళ్లు పెద్ద భూస్వాములక్రిందనే వుంది. సింధు రాష్ట్రంలో పరిస్థితి యింకా దారుణం. నూటికి 50 వంతులభూమి నూటికి [illegible]గావున్న భూస్వాములక్రిందనే వుంది. 124 మంది జాగీర్దారులక్రింద పదకొండులక్షల ఎకరాలు, 3 వేలమంది భూస్వాములక్రింద 60 లక్షల ఎకరాలు కలవు; 5 వేల ఎకరాల భూవసతికలవారు 394 మంది కలరట. ఉత్తర సరిహద్దు రాష్ట్రంలో సాగులోవున్న భూమిలో సగం కొద్దిమంది భూస్వాములక్రిందనే వుంది. సింధులో నూటికి 80, పంజాబులో 56, సరిహద్దురాష్ట్రంలో 50 వంతులభూమిని సాగుచేసే కౌలుదార్లకు ముందు రక్షణ కల్పించడం అవసరం. మిగులుభూమిని అమ్మకం చేయాలనే ప్రతిపాదన, అసలు భూసంస్కరణల ఆశయాన్నే దెబ్బతీస్తున్నదేమో!

## సైన్సు కాంగ్రెసు

ఇండియా సైన్సు కాంగ్రెసు సమావేశాలు యిటీవల ఎక్కువ ప్రాధాన్యం వహిస్తున్నవి. ప్రతి ఏటా మూడు నాల్గు వందలమంది విదేశాల ప్రతినిధులు (ముఖ్యంగా శాస్త్రజ్ఞులు) యీ సమావేశాల్లో పాల్గొనడం ప్రజలదృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తున్నది. ఈ సంవత్సరం ఇండియాలో సైన్సు కాంగ్రెసు 46వ వార్షిక మహాసభ, ఢిల్లీ విశ్వవిద్యాలయ యాజమాన్యమున జరిగింది. దానికి ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు. గణితం, స్టాటిస్టిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, జియాలజీ, జాగ్రఫీ, బొటనీ, జూలజీ, ఎంటొమాలజీ, ఆంత్రొపాలజీ, ఆర్కియాలజీ, వైద్య, పశుసంతానాభివృద్ధి, ఇంజనీరింగ్, ఖనిజశాస్త్రాలకు సంబంధించి పదమూడు విభాగాలుగా శాస్త్రజ్ఞులు విడిపోయి, ఆయా ప్రత్యేక శాస్త్రీయ విజ్ఞాన విషయాలపై ఆసక్తితో కూడిన చర్చలు జరిపారు. బ్రిటిష్ [illegible] ఫిలిప్స్ [illegible], అమెరికాలో మార్క్, క్రైకిలియస్, పెట్రిక్ ఏ-వాక్స్‌మన్, నీల్స్ బోర్ గార్లు, డాక్టరు స్టిక్షినటి ప్రముఖ విదేశ శాస్త్రజ్ఞుల [illegible] యీ ఏడాది గొప్ప శోభ కలిగింది.

ఇండియాలోకూడ శాస్త్రీయ పరిశోధన బాగానే జరుగుతున్నది. వివిధ శాస్త్రీయ రంగాలకు సంబంధించి మన దేశంలో పదునాలుగు జాతీయ పరిశోధనాగారాలు పనిచేస్తున్నవి. ఇండియా శాస్త్రీయ పరిశోధనా సంస్థవారు, గత సంవత్సరం దాదాపు 282 పరిశోధన పత్రాలను ప్రకటించింది. కాని మన దేశ అవసరాల దృష్ట్యా, యిప్పుడు జరుగుతున్న శాస్త్రీయ విజ్ఞాన కృషి చాలదు. దేశం పారిశ్రామికంగా, సాంకేతికంగా పురోభివృద్ధి గాంచాలంటే, మన దేశంలో యింకా ఎక్కువగా శాస్త్రీయ పరిశోధన కృషి జరగడం అవసరం.

## శాసనసభ్యుని మృతి

బందరు కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ కొల్లిపర రమణయ్యనాయుడుగారు, తన 70వ ఏట గుండెజబ్బుతో బందరులో, యీ నెల 28న మరణించారని తెలియజేయుటకు విచారిస్తున్నాము. ఆయన కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.






Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.